




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 2 మే 2025


# రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులుసాధించాలి

◆ పది ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా అగ్రగామి.

◆ పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ల్లాకు 2 వ స్థానం జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ౯౯.౦౯ శాతం తో ఉత్తీర్ణత

మిగతా 4లో



# ఏసీబీ వలలో చిక్కిన హెూమ్ గార్డ్

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్ :** మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌ను ఏసీబీఅధికారులు గురువారం తనిఖీ చేశారు. కేసు తొలగింపునకు లంచం డిమాండ్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు ఈ దాడులు నిర్వహించారు. ఘటనలో పోలీస్ హెూంగార్డు సంతోష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు .

ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలప్రకారం..హైదరాబాద్‌కు చెందిన ఫిర్యాద దారుడు వ్యక్తిగత పనుల నిమిత్తం దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లచ్చపేట నుంచి మిరుదొడ్డి మీదుగా హైదరాబాద్ కు వెళుతున్న క్రమంలో మిరుదొడ్డి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి స్థానికుడైన రాజు వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అదే రోజు రాజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే క్రమంలో హెూంగార్డు సంతోష్ ఫిర్యాదుదారుడు %-% రాజు పరస్పర సమ్మతితో వ్యవహారం సర్దుబాటు (కాంప్రమైజ్) చేస్తానన్నారు. ఇందుకుగాను రూ.15వేలు లంచం ఇవ్వాలని హెూంగార్డు సంతోష్ గౌడ్ ఫిర్యాదారుడు ని డిమాండ్ చేశారు. రూ. 10 వేలకు కు ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం అడగడం దానిపై అసంతృప్తి చెందిన అమీర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఒప్పంద ప్రక్రియలో హెూంగార్డు సంతోష్ రూ.2 వేలు స్వీకరించారు. మిగతా రూ.8 వేలలో పరోక్షంగా ముట్టజెప్పాలని సూచించారు. అందులో గ్రామానికి చెందిన హెూటల్ నిర్వాహకునికి రూ.2 వేలు, మద్యం దుకాణ కార్మికుడికి రూ.3 వేలు, ద్విచక్ర వాహన మరమ్మత్తుదారుకు మరో రూ.3 వేలు రాజుకు ఇవ్వాలని సూచించారు. మిగిలిన రూ. 2 వేలు ఫిర్యాదుదారుణ వద్ద ఉన్నాయి. లంచం వ్యవహారంలో ముగ్గురిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు హెూంగార్డు సంతోష్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



# ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి

## : పోలీస్ కమీషనర్.అనురాధ

● ర్యాగింగ్ కి గురి అయితే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ కి 8712667434 కాల్ చేయాలి

● మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు

● సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ర్యాగింగ్ కి గురి అయితే

● జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ కి 8712667434 కాల్ చేయాలి

● మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు

● సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


మిగతా 5లో



# మహిళా సాధికారతకు పెద్దపీట

- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమల సమీక్షలో

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 4లో

# రౌడీయిజం గుండాయిజం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

## : త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్



● సివిల్ తగాదాల్లో తల దూర్చ రాదు

● శాంతి భద్రతలకు ఆటంకం కలిగించరాదు

● ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ లు ఆడి జీవితాలు నాశనం చేసుకోరాదు

● గంజాయి, మత్తు పదార్థాల జోలికి వెళ్ళరాదు

మిగతా 5లో

## కొల్చారం మండలం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నందిని ద్వితీయ స్థానంలో అక్షయ్ కుమార్




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం పదవ తరగతి 2024-25 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్న మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మండలంలో మొత్తం 475 విద్యార్థులకు గాను 456 మంది ఉత్తీర్ణత సాధించడం మండల పర్సంట్ 96.00శాతం సాధించడం జరిగింది. మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినటువంటి వి నందిని జడ్.పి.హెచ్.ఎస్ వరిగుంతం 554 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు ద్వితీయ స్థానంలో జే అక్షయ్ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ కొల్చారం 552 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు వీరు ఇరువురిని ఘనంగా మండల కేంద్రంలో బుధవారం శాలువాలతో సత్కరించి అభినందించారు.
మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది రాజశేఖర్ సంపత్ సాయికుమార్ రాములు శ్రీనివాస్ ఉపాధ్యాయులు యాదగిరి గారు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు(మ్యూజిసియన్) ఉద్యోగాల భర్తీకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
01 జనవరి 2005 నుండి 01 జులై 2008 మధ్య జన్మించి మెట్రిక్యులేషన్/ 10 వ తరగతి పాసై లేదా తస్సమాన పరీక్ష పాసైన వారు అర్హులని అన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 11వ తేదీ లోగా https://agnipath-vayu.cdac.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.
శారీరక పరీక్ష, ప్రావీణ్య పరీక్ష, రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్ ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ బెంగళూర్(కర్ణాటక) లో ఉంటుందని అన్నారు.
ఇతర వివరాల కొరకు 09511947457 నెంబర్ ను మరియు మెయిల్ ఐడి: defender-rollers@gov.in ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకుందాం

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కపడుకుందాం, 139 ప్రపంచకార్మిక దినోత్సవం మేడే బిఆర్టీయూ అనుబంధ సివిల్ సప్లై గోదాంవద్ద ఘనంగా నిర్వహించడం జరిగినది. సివిల్ సప్లై హమాల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్. కె బాబు మియా అన్నారు. గురువారం మేడే సందర్భంగా సదాశివపేటలోని సివిల్ సప్లై గోదాంలో వద్ద మేడే సందర్భంగా బిఆర్టియు అనుబంధ సివిల్ సప్లైరాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబు మియా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ కె.బాబు మియా మాట్లాడుతూ మే డే స్ఫూర్తి తో హమాలీ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటల్లో చేస్తున్నారని పెట్టుబడిదారులు మాత్రం కార్మికుల రక్తాన్ని మరింతగా పీల్చి పిప్పి చేసి సంపాదించుకోవడానికి 12 గంటల పని దినాన్ని ముందుకు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని ఒకపక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్ల రాయితీలు కారు చౌకగా ప్రభుత్వాలు సంస్థలను మోడీ సర్కార్ అప్పగిస్తున్నారని ధ్వజ మెత్తరు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్. రైతులకు, కార్మికులకు, కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు తమ ఇష్ట రితిగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ సాధిచుకున్న 8 గంటల పని, కనీస వేతనాలు, రైతులు, కారకులు, పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు సంఘం నాయకులు పాషా మియా, ప్రభు, హౌసత్, వెంకటేశం, ఏసురత్నం , పాండు, రాచయ్య, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేత

### : తూ.కళ్యాణి శ్రీకాంత్ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముద్దపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ యాదమ్మ సత్తయ్య కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన తూ.కళ్యాణి శ్రీకాంత్ రెడ్డి,నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాజీ జెడ్పిటిసి తూ. అంజిరెడ్డి జ్ఞాపకార్థంగా వడ్లకొండ సత్తయ్య కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టెలు నిరుపేద కుటుంబానికి అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంజిరెడ్డి అడుగు జాడ లో నడుస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు ఆయన జ్ఞాపకార్థం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకట్ రెడ్డి కొంతం కరుణాకర్ గొడుగు స్వామి మంద మహేష్ కొంతం లింగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తులను 24 గంటలలో పరిష్కరించండి

### : తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విషయమై మునిసిపల్ కమిషనర్ తూప్రాన్ , మండల గిరిదావర్ ,తూప్రాన్ మరియు నీటి పారుదల శాఖా ఇంజనీర్ లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఇట్టి సమావేశములో రెవెన్యూ మరియు నీటి పారుదల శాఖ వద్ద ఉన్న మొత్తం 173 పెండింగ్ LRS దరఖాస్తులను ఈ రోజు సాయంత్రం 7 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మధ్యవర్తులు, పైరవీ కారులు డబ్బులు ఇస్తామన్న , అధికారులు వాళ్ళ దగ్గరి నుండి ఎటువంటి డబ్బులు డిమాండ్ చేసినా గాని, మధ్యవర్తులు జోక్యం చేసుకోకుండా, అవినీతి ఆరోపణలు వస్తె వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో వారిని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశం లో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, రెవెన్యూ, ఆర్ ఐ ప్రేమ్ కుమార్ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా మేడే వేడుకలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పల్లెబోయిన రాములు.. సిహెచ్ రాములు.. భూమయ్య వివేకానంద.. పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### : పేట తహసిల్దార్ శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట గొట్టిముక్కుల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని తాసిల్దార్ సూచించారు.. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం గోపాల్ .. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.. దానంపల్లి నారా గౌడ్.. దాచే సంగమేశ్వర్.. అనంతరావు. రవీందర్. సంగయ్య దత్తు అంజయ్య. సుదర్శన్. గోపాల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు..

## సపాయి కార్మికులకు బట్టల పంపిణీ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మే డే దినోత్సవం సందర్భంగా కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సమక్షంలో గ్రామ సపాయి కార్మికులకు చిరు సత్కారం మరియు బట్టల పంపిణీ చేశారు. ఈకార్యక్రమములో కోప్పునూరి వీరేశం సిర్వోజి నర్సిమ్మాచారి కిరణ్ కుమార్ చారి కనకయ్య అంజయ్య కర్ణాకర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట మండలం లో ఘనంగా మేడే వేడుకలు

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ :
చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించారు మండలంలోని ఖాజాపూర్ గ్రామ శివారులో ఉన్న కావేరి స్టీల్ పరిశ్రమ కార్మికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ ఖాజాపూర్ చిన్న శంకరంపేట వరకు కొనసాగింది.

# జిన్నారం పిహెచ్ సి ని తనిఖీ చేసిన డిఎం హెచ్ ఓ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సంగారెడ్డి జిల్లా డి ఎం హెచ్ ఓ గాయత్రీ దేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పనితీరు రోగులకు అందుతున్న చికిత్సలు ఓ పి తదితర అంశాలపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం సౌకర్యాన్ని ఎక్కువగా ఉపయోగించుకునేలా గ్రామాల్లో మరింతగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం 14 మందికి ప్రసవం సౌకర్యాన్ని కల్పించినట్లు డాక్టర్ కోమల తారక్ డిఎం హెచ్ ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంఖ్యను మరింతగా పెంచాలని సూచించారు. ప్రతి గురువారం ఓ పి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని డి ఎం హెచ్ ఓ గాయత్రి దేవి జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బందికి సూచించారు. ప్రతి గురువారం ఈ కార్యక్రమానికి చేపడుతున్నట్లు డాక్టర్ కోమలీ తారక్ వివరించారు. దీనిపై అవగాహనను మరింతగా పెంచాలని డిఎం హెచ్ ఓ సూచించారు. ఆస్పత్రిని పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని ఆమె అన్నారు. సామాజిక సేవ నేపథ్యంలో సంస్థలు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారి ద్వారా క్లీన్ అండ్ గ్రీన్ కు సంబంధించిన అంశంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని డిఎంహెచ్వో గాయత్రీ దేవి జిన్నారం పిహెచ్ సి డాక్టర్ కోమలీ తారక్ బృందానికి సూచించారు. జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ, ఓ పి వైద్య సంబంధిత అంశాలపై గ్రామాల్లో అవగాహన ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఇతరత్రా ఆసుపత్రికి సంబంధించిన పనితీరుపై డిఎంహెచ్వో గాయత్రీ దేవి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వైద్య సహాయం కోసం వచ్చిన రోగులను మరింతగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కోమలీ తారక్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయాన్ని స్వాగతించిన ఓబీసీ ఉద్యోగ సంఘం



కంది సూర్య మేజర్ న్యూస్....కేంద్ర ప్రభుత్వం కులగణనకు తీసుకున్న నిర్ణయాన్ని ఓబీసీ ఉద్యోగ సంఘం హర్షంగా స్వాగతించింది. చట్టసభల్లో ం అసెంబ్లీ, పార్లమెంట్ లలో ం బీసీలకు కనీసం 50% రిజర్వేషన్ కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది. అలాగే, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే ఉన్న 42% బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం తక్షణమే అమలులోకి తీసుకురావాలని పేర్కొంది. కులగణనకు ఆమోదం తెలిపిన నరేంద్ర మోదీకి,కులగణన అంశాన్ని జాతీయ స్థాయిలో లేవనెత్తిన రాహుల్ గాంధీకి, తెలంగాణలో కులగణనను అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మరియు తెలంగాణలో కులగణన కోసం ఉద్యమించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఈ ఉద్యమంలో పాల్గొన్న బీసీ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, యువత నాయకులందరికీ సంఘం అభినందనలు తెలిపింది.

# ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన వారిచే బోధన

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య - గొట్టిపర్తి రామస్వామి గౌడ్, నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు**



మేజర్ న్యూస్,నంగునూర్: ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తారని, తద్వారా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభను చాటారని నంగునూరు ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరుప్రఖ్యాతులు తీసుకువచ్చారని హర్షం వ్యక్తం చేశారు. నంగునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థులను శాలువాతో సత్కరించి, స్వీట్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 62 మంది విద్యార్థులకు గానూ 25 మంది విద్యార్థులు 500 పై మార్కులను సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత విద్యా సంవత్సరంలో జిల్లా విద్యాశాఖ నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో పదో తరగతి పరీక్షలను ఎంతో పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తెచ్చిన విద్యార్థులకు పాఠశాల పక్షాన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరి తిరుపతి, రాజు, రాంగోపాల్ రెడ్డి, గణేష్, రాజమౌళి, మధుసూధన్ రెడ్డి, పోల్సాని సుధాకర్, సీఆర్పి దాసరి పెంటయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిరునామా పోతిరెడ్డిపల్లి గ్రామం



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలలో 100% పాసై విద్యార్థులు వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాలలో శాలువాలు కప్పి ఘణనీయంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పటంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకే సాధ్యమైందని,వారి ద్వారానే పోతిరెడ్డిపల్లి గ్రామం లోని విద్యార్థులు 100% ఘనవిజయాన్ని సాధించారని అన్నాడు. రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తేనే వారికి మానసికంగా ఎటువంటి ఒత్తిడి ఉండకుండా వారిలో సృజనాత్మకత పెరిగేందుకు దోహదపడుతుందని ప్రజలంతా గమనించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు లింగంపల్లి బాబు,కొక్కొండ వినోద్,బందెల్లి రవి,దుబ్బాక నాగేష్,లీగల్ కిషన్,లింగంపల్లి సురేష్,కొక్కొండ ఎల్లయ్య,చింతల ఎల్లం,కొక్కొండ నరేష్,పెద్ద మాతరి రవి,తేలు రాజు,తేలు మల్లేశం,తేలు నరేష్,స్వామి లింగంపల్లి,విజయ్ కుమార్,చింతల నరేష్,లింగంపల్లి సురేందర్,లింగంపల్లి సాగర్,కొక్కొండ మహేందర్,మల్లవరి నరసింహులు,కొక్కొండ తిరుపతి,కొక్కొండ పరమేష్,లింగంపల్లి నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బసవ జయంతి సందర్భంగా ఎడ్ల బజార్ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా బసవజయంతి వేడుకలు జరుపుకున్నారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, డోలహరణం, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గందిగా రాజు మాట్లాడుతూ బసవేశ్వరుని ఆశయాలను కాపాడాలని, ఆయన నడవడిక లో అందరూ నడవాలని అన్నారు. అనంతరం కార్యనిర్వాక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ కుల లింగ వర్ణ బేదం తేడ ఉండకుండదని పోరాడిన గొప్ప మహనీయుడు బసవేశ్వరుడు అని, సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి బసవేశ్వరుడు అని అన్నారు. అనంతరం శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు చింత సాయినాథ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, అమ్మిశెట్టి మల్లేశం, ఆకుల శివకుమార్, వైశ్య సంఘం అధ్యక్షులు దిడ్డికే నాగేష్, వీరేశలింగత్ సమాజం ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింల, నాగు, మరియు మహిళా కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ, శశికళ, శిరీష, పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష, పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ప్రత్యేక అధికారి చేర్యాల ఎంపీడీవో md మహబూబ్ అలీ గారు చేయడం జరిగింది. వారితో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అందె నాని బాబు గ్రామంచాయతీ కార్యదర్శి సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తొల్లా రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందె నాని బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల సంక్షేమానికి. పటుపడుతుందని అలాగే విద్య మరి యు వైద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేయడం జరిగింది. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం జనగామ నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారుల సర్వే కూడా పూర్తి చేయడం జరిగింది ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి డీసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి జనగామ నియోజకవర్గ ప్రజల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# నస్కల్ రోడ్డు పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు బీటీ రోడ్డుపనులు ప్రారంభించారు. గత మూడు ఏళ్లుగా రోడ్డు బాగోలేక జనాలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో చొరవతో బీటి రోడ్డు పనులు ప్రారంభం కావడంతోగ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీటి రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# 48 గంటల లోపు రైతు ఖాతాల్లో డబ్బులు వేయాలి

## ◆ రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వడ్ల ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.



# రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులుసాధించాలి

*- పది ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా అగ్రగామి. - పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ల్లాకు 2 వ స్థానం జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 99.09 శాతం తో ఉత్తీర్ణత*



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు సన్మానంసత్ఫలితాలు నిచ్చిన ప్రత్యేక తరగతుల విద్యా బోధన. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరుబుధవారం మధ్యాహ్నం పదో తరగతి పరీక్షా ఫలితాలలో సంగారెడ్డి జిల్లా రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది . ఈ సంవత్సరం 99.09 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రం లో 2 వ స్థానంలో నిలవడం ఉత్తమ ఫలితాల దిశగా సరికొత్త వరవడి సృష్టించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ఈ సందర్భముగా కలెక్టర్ తన ఛాంబర్ లో , రాష్ట్రస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించినందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, విద్యార్థులను , వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు .జి.వర్షిత ు 590 ,జడ్పీహెచ్ఎస్ కంకోల్ , వి. గాయత్రి ు 588, జడ్పీహెచ్ఎస్ చర్యాల జడ్.పి.హెచ్.ఎస్ చేర్యాల. ఎం. రిషిత ు 586,టి ఎమ్ ఆర్ ఎస్ – అందోల్ , హెచ్. ద్రిషికు 586: జడ్.పి.హెచ్.ఎస్ చేర్యాల , విద్యార్థుల కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థుల భవిషత్తు ముడిపడిఉంటుందని అన్నారు . విద్యతోపాటు జిల్లా ను అన్ని రంగాలలోముందంజలో ఉంచాలని అన్నారు . జిల్లా లో విద్యకు సంబంధిచి జిల్లా కల్లెక్టర్ గా తనవంతు పూర్తి సహకారాలు అందిస్తానాని తెలిపారు . విద్యార్థులు ఐ ఐ టి లలో ,ఉన్నత విద్య లో జిల్లా కు మంచి పేరు తేవాలనీ,మంచి ర్యాంక్ తెచ్చుకోవాలి, జీవితం లో ఉన్నతం గా ఎదగాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లా మొదటి స్థానం లో రావాలన్నారు. జీవితం లో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అందుకే విద్యార్థులు విద్యాసంవత్సరం మ్నెదటి నుంచే సన్నద్ధం అవుతారని అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకి మంచి విద్యను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు.ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని నవంబర్ నుండి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నాణ్యమైన గుణాత్మక విద్య బోధించి రోజులో ఒక పూట ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేపట్టినట్లు వివరించారు.పదవ తరగతి సిలబస్ డిసెంబర్లో పూర్తి చేసుకోవడం జరిగిందని.జనవరి ఒకటో తేదీ నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు, సలహాలు సూచనలు పదవ తరగతి ఫలితాలు మెరుగుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు. .సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు బోధించడం జరిగిందని తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులను ఇంటర్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ ,డి సి బి సెక్రటరీ లింబాజి ఏసిజిఈ పండరి నాయక్ సీఎంఓ వెంకటే శం ఏ ఎం ఓ బాలయ్య ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి డీఎస్ఓ పి. సిద్దారెడ్డి ఎస్ఎస్సి ఎగ్జామ్స్ సిబ్బంది శివ , వెంకట్ , ప్రవీణ్ పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన

**- గజ్వేల్ షీటీమ్ బృందం**
**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**




గజ్వేల్ మేజర్ న్యూస్: ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని వంటిమామిడి గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్




ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన ములుగు ఏఎస్ఐ నాగేశ్వరరావు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్ తెలిపారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

**- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమల సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.గురువారం కలెక్టరేట్లోనీ మిని సమావేశమందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మహిళా సాధికారత లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డ్రోన్లు , మహిళా పెట్రోల్ బంకులు, కమర్షియల్ కాంప్లెక్సు, ఇటుకల తయారీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు లాంటి కార్యక్రమాలు జిల్లాలో మహిళలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాల మహిళలు వారి ఉత్పత్తులైన లక్క బొమ్మలు, జూట్ బ్యాగులు తయారుచేసి సంగారెడ్డిజిల్లా పేరు మీద మంజీరా మహిళా శక్తి అనే స్టాల్ ను శి ల్పారామంలో ఏర్పాటు చేసి ,వాటిని విక్రయించి జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా 100 శాతం అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 80% సబ్సిడీ కింద డ్రోన్లు అందించలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా పెట్రోల్ బంకుల్ని ఈ నెలలో ప్రారంభించుకోవాలన్నారు. క్యాబ్ డ్రైవర్ గా శిక్షణ పొంది, లైసెన్స్ తీసుకున్నా మహిళలకు జిల్లాలో ఉన్న ప్రైవేటు కంపెనీలలో డ్రైవర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. టూ వీలర్, 4 వీలర్ లాంటి వాహనాలను నడిపించే ఆసక్తి ఉన్నవారినీ హైదరాబాదులో ఉన్న శిక్షణ కేంద్రంలో శిక్షణ కల్పించి, ఆర్థిక సహాయం అందించి, ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మహిళల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , పి డి డి ఆర్ డి ఏ జ్యోతి , పి డి మెప్మా గీత , సంబంధితశాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# గజ్వేల్ జూనియర్ సివిల్ జడ్జ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన మూల స్వాతి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ కోర్ట్ కి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గా మూల స్వాతి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చెన్ రాజ్ పాండరి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతి స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చెన్ రాజ్ పాండరి మాట్లాడుతూ.. మంథని నుండి బదిలీపై గజ్వేల్ కోర్ట్ కు వచ్చినందున బార్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. అలాగే బార్ అండ్ బెంచ్ మధ్య సత్సంబంధాలు కొనసాగేలా చూస్తానని, ఎలాంటి విభేదాలు తారతమ్యం లేకుండ ఉండేలా చూస్తానని అన్నారు. అనంతరం జడ్జ్ స్వాతి మాట్లాడుతూ.. కక్షిదారులకు త్వరగా న్యాయం అందేలా చేకూరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నరేష్ చారి, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, జాయింట్ సెక్రటరీ బింగి భాస్కర్, ట్రెసరర్ ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అశోక్, అరవింద్ రెడ్డి, అంజలి, సీనియర్ న్యాయవాదులు శ్రీ బలముకుందా రెడ్డి, బాలకృష్ణ, కాలిప్రసాద్, శ్రీనివాస్, ప్రకాష్, అడ్వొకేట్ ముచ్యువల్ ఎయిడెడ్ కో అపరేటివ్ సోసిటీ సంగారెడ్డి డైరెక్టర్ వనం భాస్కర్, ఏ జి పి కిరణ్ సాగర్ రావు, అలాగే పి.పిలు శంకర్, విజయ, సహచర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి : పోలీస్ కమీషనర్.అనురాధ

**● ర్యాగింగ్ కి గురి అయితే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ కి 8712667434 కాల్ చేయాలి ● మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు ● సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ర్యాగింగ్ కి గురి అయితే ● జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ కి 8712667434 కాల్ చేయాలి ● మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు ● సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా నిలుస్తాయని పోలీస్ కమీషనర్ అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు. మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ ఉంటుందన్నారు.లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుందన్నారు.

భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు. స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఏప్రిల్ నెలలో 21 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (18) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

# రౌడీయిజం గుండాయిజం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

**: త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్ ● సివిల్ తగాదాల్లో తల దూర్చ రాదు ● శాంతి భద్రతలకు ఆటంకం కలిగించరాదు ● ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ● ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ లు ఆడి జీవితాలు నాశనం చేసుకోరాదు ● గంజాయి, మత్తు పదార్థాల జోలికి వెళ్ళరాదు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కొన్ని సంవత్సరాల నుండి దొంగతనము ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై హిస్టరీ షీట్స్ ఉన్న వారిని గురువారం రోజున సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారి యొక్క జీవన విధానంను త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్ అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

సత్ప్రవర్తనతో మెలగాలి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క హిస్టరీ షీట్స్ కమిషనర్ ఆదేశాల మేరకు వారి యొక్క నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి హిస్టరీ షీట్స్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు, కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉ ంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు మరియు శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.

మీ యొక్క కదలికలపై నిఘా ఉంచడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రయ్య, సిబ్బంది నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**
**- పదవ తరగతి మండల టాపర్ విద్యార్థులను సత్కరించిన**
**- చిన్న శంకరంపేట తహసీల్దారు అబ్దుల్ మన్నన్**

చిన్నశంకరంపేట:మేజర్ న్యూస్ : ఇష్టం తో చదివితే కష్టమేం కాదని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చిన్న శంకరంపేట మండలం తహశీల్దార్ అబ్దుల్ మన్నన్ అన్నారు గురువారం నాడు ఆయన చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తో కలిసి పదవ తరగతిలో వార్షిక పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణ త సాధించి మండల టాపర్ గా నిలిచిన మడు రు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని రాజేశ్వరిని అభినందించి సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని స్థానాలు కంటే గురు స్థానం గొప్పదని, అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలోని గురువుల వద్ద విద్యాబోధనను గ్రహించి బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థుల కు సూచించారు గురువారం చిన్న శంకరంపేట మండలం మదూర్ జెడ్పి మదూర్ పాఠశాలలో 2024-25 సంవత్సరం గాను మండల పరిధి వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన కాశ బోయిన కృష్ణ భాగ్య కూతురు మదూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివింది. ఎంత కష్టం ఎదురైనా చదువును ఇష్టంగా చేసుకొని పదో తరగతి ఫలితాల్లో 570 మార్కులు సాధించి మండల టాపరుగా నిలవడం ఎంతో అభినందనీయమని, రాజేశ్వరి మాదిరిగా పాఠశాలలో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. తాసిల్దార్ అబ్దుల్ మన్నన్, తో పాటు ఎస్సై నారాయణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, శాలువాతో సన్మానించి మెమో రెంట్ అందించారు. అలాగే చిన్న శంకరంపేట జెడ్పి పాఠశాలలో 500 మార్కులతో కటూరి సౌమ్య ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో 493 మార్కులతో ధ్యాప అనూష, ద్వితీయ స్థానంలో పుల్ల సుమలత 492 మార్కులతో తాపదగా నిలవడంతో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా నాయక్, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య, బాలరాజు వినయ్ కుమార్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన

## జిల్లా అదనపు కలెక్టరు గరిమా అగ్రవాల్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల సందర్శనలో భాగంగా అదనపు జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ జిల్లా పరిధిలోని బెజ్జంకి మండలములోని వీరాపూర్ గ్రామామును గురువారం రోజున సందర్శించారు. గ్రామములోని లబ్దిదారులతో నేరుగా మాట్లాడడి వారి యొక్క ఇబ్బందులను స్వయముగా అడిగి తెలుసుకున్నారు. బేసమేట్ లెవెల్ బిల్లులు రావడం లేదని, నలుగురికి మంజూరీ లేదని వార్కి మంజూరీ ఇప్పించగలరాని కోరినారు, లబ్దిదారులు మిగతా 44 మంది వెంటనే ప్రారంబించుకోవాలని వెంట వెంటనే డబ్బులు ఇప్పించుటకు ప్రయత్నిస్తామని అదనపు కలెక్టర్ తెలిపినారు. ఇందిరమ్మ ఇండ్ల విషయములో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా త్వరలో పరిష్కరించుతామని అదనపు కలెక్టర్ గ్రామస్తులకు తెలియచేసినారు. ఈ కార్యక్రమములోహౌసింగ్ పి డి దామోదర్ రెడ్డి తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి నూతన కమిషన్ కలిసిన

## కార్పొరేటర్ పుష్పనగేష్




రామచంద్రపురం మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి కమిషనర్ పదవి బాధ్యతలు తీసుకున్న శ్రీ ఆర్ వీ కర్ణన్ ఈరోజు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని వారి ఛాంబర్ లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారితో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి గురించి చర్చించిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .

# ట్రాన్స్ఫార్మర్ ల ధ్వంసం తో

## ఆందోళన చెందుతున్న రైతులు



చిన్నశంకరంపేట: మేజర్ న్యూస్ : చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామ శివారులోని వ్యవసాయ పంట పొలాల వద్ద గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి అందులోని కాపరువైరు, ఆయిల్ చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు విషయం గమనించి విద్యుత్ లైన్మెన్ బిక్షపతి దృష్టికి తీసుకుపోగా లైన్మెన్ బిక్షపతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ పంటల పొలాల్లోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల ధ్వంసం తో రైతులు భయాందోళన చెందుతున్నారు.

# ఆకునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

చేర్యాల మేజర్ న్యూస్ : 0చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ప్రత్యేక అధికారి చేర్యాల ఎంపీడీవో %ఎం% మహబూబ్ అలీ గారు చేయడం జరిగింది.వారితో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అందె నాని బాబు గ్రామంచాయతీ కార్యదర్శి సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తొల్లా రాజేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందె నాని బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల సంక్షేమానికి. పటుపడుతుందని అలాగే విద్య మరియు వైద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేయడం జరిగింది. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం జనగామ నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారుల సర్వే కూడా పూర్తి చేయడం జరిగింది ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి డీసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కొమ్మూరి



ప్రతాప్ రెడ్డి గారికి జనగామ నియోజకవర్గ ప్రజల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# చేర్యాలలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**చేర్యాల మేజర్ న్యూస్: చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలను పరిక్షించుకుందాం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

చేర్యాల : ఎనిమిది గంటల పని విధానం కోసం, కార్మిక హక్కుల కోసం ఆనాడు ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించాలని, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం త్రిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. 139వ మేడే ను పురస్కరించుకొని గురువారం చేర్యాల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించుకున్నారు. చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అందే అశోక్ మాట్లాడుతూ.. ఆనాడు కార్మికులు 8 గంటల పని దినానికై అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా కాల్పుల్లో కార్మికులు నేలకొరిగి వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండా అని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి ప్రాణాల అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి కార్మికులను బానిసలు చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను అప్పనంగా తన అణువాయులకు దోచిపెడుతున్న మోడీకి కార్మికవర్గ పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలని



కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి కాలం దగ్గర పడిందని కార్మికులను ప్రజలను మరింత చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, గజ్జల సురేందర్, గూడెపు సుదర్శన్, చుంచు అశోక్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, కర్రే అంజనేయులు, మల్లం అంజయ్య, ఉడుత సత్యనారాయణ, నంగి సిద్దయ్య, నంగి అనిల్, కడారి కనకయ్య, వెలుగల యాదగిరి, బొజ్జ కృష్ణ, తుప్పతి రాజు, వెలుగల మురళి, అనుముల అంజిరెడ్డి, పొన్నబోయిన మహేందర్, ఎగుర్ల ఎల్లయ్య, మనేపల్లి కిష్టయ్య, బింగి దుర్గయ్య, తరిగొప్పుల రాజయ్య, ప్రభాకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుగు లో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో మేడే దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. 139 వ మే డే ను పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎనిమిది గంటల పని దినానికై అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా కాల్పుల్లో కార్మికులు నేలకొరిగి వారి రక్తంతో తడిసిన జెండాను ఎర్రజెండా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతో నే ఉద్యోగంలో గుర్తింపు



మద్దూరు మేజర్ న్యూస్ : ఇది నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే చేర్యాల సిఐ ఎల్ శ్రీను అన్నారు. గురువారం మద్దూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ నర్ర విజయకుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల కంటే భిన్నమైంది పోలీసు ఉద్యోగం అని అన్నారు. ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండే ది పోలీసులని అన్నారు. పోలీసులు తవ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వాళ్లు తమ సీనియర్ల ద్వారా పని నేర్చుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ విజయ్ కుమార్ దంపతులను పోలీస్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మద్దూర్ ఎస్సైలు షేక్ మహబూబ్, నీరేష్, ఏ ఎస్ ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**: దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

తొగుట , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కోహెడ సాగర్ కి 34000/-రూపాయల మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా గురువారం రోజున లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి. కొండల్ రెడ్డి.నిరంజన్ రెడ్డి.



ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ప్రవీణ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వద్దే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, బాలకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు అన్సర్, భాను చందర్ రావు, ప్రశాంత్, ఆంజనేయులు, రమేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే సంబరాలు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మేడే పురస్కరించుకుని హమాలీ సంఘం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమ-జీవుల సంఘటిత ప్రతీక మేడే అని కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు బాగులు ఉపాధ్యక్షులు సురేందర్,కోశాధికారి ఎల్లం, సిపిఎం నాయకులు నవీన్, పారిశుద్ధ కార్మికులు ఇందిరా,కుమార్, హమాలి సంఘం జి పి కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పెద్దమ్మతల్లి ఉత్సవాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు గణపతి హెూమం, పుట్ట మన్ను తెచ్చుట, హెూమం, అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# మే డే అంటే పోరాట దినం

## రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి
## ఘనంగా మే'డే వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:మే డే అంటే పోరాట దినమని, అనేకమంది వీరులు అమరులైన రోజును మేడే దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు.గురువారం బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల ముందు కార్మికులతో కలిసి వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎర్రజెండాలను ఆవిష్కరించి కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చికాగో నగరంలో అమరులైన కార్మికుల రక్తంతో ఎర్రజెండా ఆవిర్భవించిందని, ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం అనేక సవరణలు చేసి కార్పొరేట్ పరిశ్రమలకు అనుకూలంగా మార్చి కార్మికులకు ప్రతికూలంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్మిక సోదరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక ఆటో యూనియన్ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం
2 మే 2025

## కాలేజీకి తాళం, పరీక్ష ఆలస్యం : తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణములోని నలందా డీగ్రీ కాలేజీ నందు డిగ్రీ విద్యార్థులకు (బిఎస్సీ కంప్యూటర్స్) పరీక్ష ఉదయం 9:30 నుండి 12:30 వరకు నిర్వహించవలసి వున్నది. కానీ కళాశాల యాజమాన్యం మరియు సీబ్బది కళాశాలకు రాకుండా వుద్దేశపూర్వకముగా కళాశాలకు తాళాలు వేశారు. విషయం పై తూప్రాన్ తహసిల్దార్ విజయలక్ష్మి. కళాశాలకు చేరుకొని యాజమాన్యంతో మాట్లాడాలని ప్రయత్నించిన గాని వారు స్పందించకుండ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించినారు. రాజస్వ మండల అదికారి, తూప్రాన్ ఆదేశాలమేరకు తహసిల్దార్ విజయలక్ష్మి . ఉస్మానియా యూనివర్సిటీ ఆఫ్ ఎక్సామ్ ఆడిట్ గారితో సంప్రదించి విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు పరీక్ష పత్రాలను ఎక్సామ్ రూట్ ఆఫీసర్ సమక్షమున యూనివర్సిటీ లాగిన్ లో నుండి డౌన్లోడ్ చేసి ప్రింట్ తీసి 11:45 నిమిషాలకు పరీక్షను నిర్వహించారు. కావున విషయంపై రాజస్వ మండల అధికారి , తూప్రాన్ గారి ఆదేశాలమెరకై తీవ్ర నిర్లక్ష్యంగా



వ్యవహరించినటువంటి నలందా డిగ్రీ కళాశాల యాజమాన్యం మరియు సీబ్బది పై చట్టపరమైన చర్యలు తీస్కోవాల్సినధిగా సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ , తూప్రాన్ శివానందం లికిత పూర్వకముగా ఫిర్యాదు చేశారు.

## అంగన్వాడి సెంటర్లకు వేసవి సెలవులు పై హర్షం

### అంగన్వాడీ టీచర్ అనసూయ



కొండాపూర్ మేజర్ న్యూస్: సంవత్సరాల నుండి వేసవి సెలవుల కోసం అనేక పోరాటాలు చేసి వాటి ఫలితమే మే నెల మొత్తం ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లకు సెలవు ప్రకటించడంతో ఆనందంగా ఉందని వేసవికాలంలో ఎండ తీవ్రతకు చాలా ఇబ్బందులు ఉంటాయని వాటిని ప్రభుత్వం గమనించి సెలవు ప్రకటించడం పట్ల అంగన్వాడీ టీచర్ అనసూయ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. సిఐటియు యూనియన్ నాయకులకు. అంగన్వాడి యూనియన్లకు. ప్రభుత్వ అధికారులకు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అతినారం నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను మేడే దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తూప్రాన్ బాలికల గురుకుల పాఠశాలలో దాతరపల్లి విద్యార్థులు పాఠశాలలో విజయం

### – పదవ తరగతి బాలికలు అద్భుత ఫలితాలతో ఉత్సాహం : తూప్రాన్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలో దాతరపల్లి గురుకుల పాఠశాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025 26 విద్యార్థులు ప్రభుత్వ ఎంతో ప్రతిష్టంగా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అధిక ఫీజులు కట్టకుండా తెలంగాణ ప్రభుత్వంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో బాలికలు ఈ సంవత్సరం ముందంజలో ఉన్నారని పాఠశాల అనురాధ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ 2 సెకండ్ ఇయర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులకు 85% చాలామంది బాలికలు అధిక మార్కులు సాధించి పాఠశాలలో విజయం సాధించి






విద్యార్థుల సంతోషిస్తున్నారు. ఇంటర్మీడియట్1 ఫస్ట్ ఇయర్ లో సరిగా అనుభవం ఉన్న టీచర్స్ లేక ఫస్ట్ ఇయర్ చాలా మంది విద్యార్థులకు మార్కులు 65 శాతం/తక్కువ వచ్చాయని విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులుఆరోపిస్తున్నారు అనుభవం ఉన్న టీచర్లను పెట్టి బాగా చదివిచ్చి అధిక మార్కులు తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు నివాళి




కొండాపూర్ మేజర్ న్యూస్: పహల్గాం లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణ హెూమాన్ని నిరసిస్తూ అనంత సాగర్ లో తాజా మాజీ ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కుల మాతాలకు అతీతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పర్యాటకుల పై పాకిస్తాన్ ఉగ్ర వాదులు జరిపిన దాడి హేయమైందన్నారు. భారత్ పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఏరి పారేయాలి అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామంలో యువకులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభు సందేశాలు మానవాళికి ఉపదేశాలు

### టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్:– ఏసుప్రభు సందేశాలు విశ్వమానవాళి సందేశాలని టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. ప్రపంచ దేశాలలో ఏసుప్రభు బోధనలు, ప్రవచనాలు భక్తులు ఆచరణాలు పాటిస్తున్నారన్నారు. మతాలకతీతంగా బైబిల్ ఆచరిస్తూ దైవ సన్నిధికి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు. ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మాజీ సర్పంచ్ రామ్ చందర్, వెంకటేశం గౌడ్ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు .

## శివసేన యుబిటీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బి.ప్రమోద్

### నియామక పత్రం అందజేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

: శివసేన (ఉద్దవ్ థాక్రె) పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఇటికెపల్లి గ్రామానికి చెందిన బి.ప్రమోద్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం నాడు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు ప్రమోద్ కు అప్పగించినట్లు పూస శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి,రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆదేశాలతో ప్రజా సమస్యలపై పోరాడుతానని చెప్పారు.

## పదవ తరగతి మండల్ టాపర్ రాజేశ్వరిని సత్కరిస్తున్న తహసీల్దార్



## ఘనంగా 13రి వ మేడే ఉత్సవాలు



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 139వ మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ–రవీరుల స్థూపం వద్ద సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హమాలి, భవన నిర్మాణం, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్స్, అన్ని రంగాల కార్మికులు ఎర్రజెండాలు ఎగరవేసి కార్మికుల ఐక్యతను చాటారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు మే డే స్ఫూర్తితో పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప నినాదంతో కార్మిక హక్కుల కోసం పోరాడాలన్నారు. అన్ని రంగాల కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, అల్ల రమేష్, కొండూరి ఎల్ల స్వామి, బేజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, వేల్పుల విజయ్ కుమార్, నాయకులు బోయిని భాగ్యమ్మ, వడ్డానం బాలరాజ్, పిట్టల నరేష్, సత్తిరెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, ఇప్పల మల్లేశం, రాములు, మల్లేశం, కుమార్, రవి, పార్టీ నాయకులు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.